ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తాం

రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తీలో డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి ఫిబ్రవరి 13: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రాజీవ్ వీకర్ సెక్షన్ బస్తీలో కార్పొరేటర్ పాదయాత్ర చేసి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులతో బస్తీలో సర్వే చేయించి సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరలో చేపడుతామని అన్నారు. అక్కడ ఉన్న పాత డ్రైనేజీ సిస్టం తీసివేసి కొత్త లైన్ వేయాలని ప్రజల కోరగా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, ఇబ్రహీం స్థానిక నాయ కులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, సయ్యద్ సాజిద్, భాస్కర్, కాలనీవాసులు ఉన్నారు.

'నవోదయ' ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రతాప సింగారంలో జవహర్ నవోదయ పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పోచారం,ఫిబ్రవరి13: జవహర్ నవోదయ పాఠశాల ఏర్పా టుకు పోచారం మున్సిపాలిటీ పరిధిలో అధికా రులు గురు వారం స్థలాన్ని పరిశీలించారు. జిల్లా విద్యాధికారి విజయ కుమారి ఆధ్వర్యంలో జవహర్ నోదయ భవన నిర్మాణానికి అధి కారులు, విద్యా శాఖ,రెవెన్యూ అధికారులు కలిసి పోచారం మున్సిపాలిటీ ప్రతాపసింగారంలోని సర్వే నంబర్ 378 లోగల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జవహర్ నవో దయ నిర్మాణ విభాగం జనరల్ మేనేజర్ జీవీ రెడ్డి,సిద్దిపేట జిల్లా వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ రాజేం దర్,ఘట్‌కేసర్ తహసీల్దార్ డిఎస్ .రజిని,ఘట్‌కేసర్ ఎంఈఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా విద్యాధికారి విజయ కుమారి ప్రతాసింగారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను పరిశీలించారు.

నిరుపేదలకు అండ

కీసర: నిరుపేదల కాలనీలో స్వచ్ఛందంగా సేవ చేసి వారికి అండగా ఉంటానని మాజీ ఎంపీటీసీ బెలిదే రమేశ్‌గుప్త అన్నారు. కీసరలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో తీవ్ర నీటి కొరత ఉండ డంతో కాలనీవాసులందరు ఈ విషయాన్ని రమేశ్‌గుప్త దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన రమేశ్‌గుప్త స్వచ్ఛందంగా గురువారం రూ. 1.50లక్షలతో బోరు వేసిదానికి మోటర్ బిగించాడు.

జీతాలు ఇవ్వండి మహాప్రభో

రోడ్లను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

- మూడు నెలలుగా అందని వేతనాలు
- కనీసం తినలేని పరిస్థితిలో పారిశుధ్య కార్మికులు
- అయినా పట్టించుకోని ప్రభుత్వం
- రోజువారి ఖర్చులకు అప్పు చేస్తున్న దుస్థితి

శామీర్ పేట్, ఫిబ్రవరి 13: జీతాలు ఇవ్వడి మహా ప్రభో అంటూ పారిశుధ్య కార్మికులు వేడుకుంటున్నారు. రాత్రనక పగలనక గ్రామాలను శుభ్రంగా పెడుతున్న మాకు నెలల తరబడి జీతాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మూడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందు లతో సతమతమవుతున్నామని అయినా అధికారులు కని కరించడం లేదని శామీర్‌పేట పారిశుధ్య కార్మికులు బోరు న విలపిస్తున్నారు.వేతనాలు లేక పస్తులుండాల్సిన పరి స్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారి ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తుందని వారి గోడును వెల్లబోసుకున్నారు. ఇంకా కొన్ని రోజులైతే అప్పు కూడా పుట్టదని వారు అంటున్నారు.

కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

గతంలో గ్రామపం చాయతీగా ఉన్న జీతా లను ఇంతవరకు ఇవ్వ కుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వ మొం డి వైఖరికి వీడాలి కార్మిక చట్టాలను వెంటనే అమ లు చేయాలి. 8గంటల పనిదినం అమలు, పర్మి నెంట్, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

-పి శివబాబు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పారిశుధ్య సిబ్బందికి పెండింగ్ జీతాలు చెల్లిం చాలి. ఇప్పటికే పలుమా ర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళాం. అయినా ఎలాంటి స్పందన లేదు. అధికారుల తీరు మార కుంటే ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతాం.

-మెరుగు శ్రీకాంత్, ఆదర్శ జీపీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

కాంగ్రెస్ పార్టీ నుంచి చెన్నారెడ్డి సస్పెండ్

మల్కాజిగిరి,ఫిబ్రవరి 13: మల్కాజిగిరి సర్కిల్ నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన కే.చెన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెం డ్ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు అతనిపై ఆరోపణలు రా వడంతో పార్టీ క్రమశిక్షణ చర్యలో భాగంగా చెన్నారెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యా దవ్ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలిపారు.

13మంది లబ్ధిదారులకు ఇండ్లపట్టాలు ఇవ్వండి

కీసర,ఫిబ్రవరి 13: చీర్యాల్‌లోని డబుల్ బెడ్‌రూం కాలనీలో మొత్తం 40 మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వాల్సింది ఉండగా కేవ లం 27మందికే పట్టాలిచ్చారని, మిగతా 13 మందికి కూడా ఇంటి పట్టాలు ఇవ్వా లని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు డబుల్ బెడ్ రూం కాలనీ బాధితులు కలిసి గురు వారం వినతిపత్రాన్ని అందించారు. స్పం దించిన తోటకూర కలెక్టర్‌తో మాట్లాడి పెండింగ్ పట్టాలు కూడా త్వరలోనే ఇస్తా మని మహిళలకు హామీ ఇచ్చారు.

బస్తీ సమస్యలు పరిష్కరించాలి

అల్లాపూర్, ఫిబ్రవరి13: అల్లాపూర్ డివి జన్ పరిధిలోని శివాజీనగర్ బస్తీలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని సంక్షే మ సంఘం అధ్యక్షుడు విజయ్‌గౌడ్ కార్పొ రేటర్ సబియా బేగానికి గురువారం వినతి పత్రం అందజేశారు. అధికారులతో మా ట్లాడి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తా నని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

తాగునీటి మెయిన్ పైపులైన్ లీకేజీ

కృష్ణానగర్ మెయిన్‌రోడ్డులో తాగునీటిసరఫరా మెయిన్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జే.ప్రభుదాస్

మల్లాపూర్, ఫిబ్రవరి 13: మీర్‌పేట్ హెచ్ బీకాలనీ డివిజన్ కృష్ణానగర్ మెయిన్‌రో డ్డులో తాగునీటి సరఫరా రిజర్వాయర్ మెయిన్ పైపులైన్ లీకేజీ కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరే టర్ జే.ప్రభుదాస్ వెంటనే అధికారులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని సందర్శించారు. పైపు లైన్ లీకేజీ మరమ్మతు పనులను దగ్గరుండి చేయించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని జలమండలి అధికారులు, సిబ్బంది అప్ర మత్తం గా ఉండాలని, ఎక్కడ లీకేజీ అయినా వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ నాగేందర్, డిప్యూటీ జన రల్ మేనేజర్ సతీష్, మేనేజర్ వేణుగోపాల్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నరేందర్, నిసార్ అహ్మద్‌గోరి తదితరులు పాల్గొన్నారు.

సరోజినీనాయుడికి ఘుననివాళి

నాగారం ప్రభుత్వ పాఠశాలలో సరోజినీనాయుడి చిత్రపటానికి పూల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13: నాగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఇంగ్లిష్ డేను ఘనంగా నిర్వహించారు. కవ యిత్రి సరోజినీ నాయుడు జయంతి సంద ర్భంగా అమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.విద్యార్థులకు వ్యాసర చన, వక్తృత్వ, పాటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యా యులు రాజలక్ష్మి, సంధ్యారాణి, అరవింద్ కుమార్, పాండు రంగారెడ్డి, రఘు, అజీజ్ అహ్మద్, వందన, వరమ్మ, నాయక్, సుమ తి, సరిత, పద్మ కమల, గాయిత్రి, సంజయ్ రాణి,రామా సత్యశ్రీ,పాల్గొన్నారు.

మేడ్చల్: భారత కోకిల సరోజినీనాయు డు జయంతి సందర్భంగా మేడ్చల్ మున్సిపా లిటీ గిర్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో గురువారం ఆంగ్లభాష దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఇంగ్లిష్ ఉపాధ్యాయుడు శివకుమార్, ఉపాధ్యాయు లు సత్యనారాయణ, ప్రేమ్ కుమార్, వాణి, మంజుల, జనార్దన్, చరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

31లోపు ఇంటి పన్నులు చెల్లించాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 13: ఇంటి పన్నులను మార్చి 31వ తేదీలోపు చెల్లించాలని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల కమిషనర్లు భాస్కర్‌రెడ్డి, నాగమణి అన్నారు.మున్సి పాలిటీల పరిధిలోని నాగారం, రాంపల్లి, దమ్మాయిగూడ, బండ్లగూడ, రాజీవ్‌గృహకల్ప, కుందన్‌పల్లి గ్రామాల ప్రజలు, వాణిజ్య సముదాల యజమానులు పన్నులు చెల్లించి మున్సి పాలిటీల అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

రోడ్డు పక్కన నిల్చున్న వారిపైకి దూసుకెళ్లిన కారు

శామీర్‌పేట, ఫిబ్రవరి 13:రోడ్డు పక్కన నిల్చున్న వారి పైకి కారు దూసు కెళ్లిన ఘటనలో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం మూడుచింతపల్లి, కేశవరం గ్రామాల మధ్యన జరిగింది. మూడు చింతలపల్లి నుంచి కేశవరం గ్రామానికి వస్తుం డగా మార్గమధ్యంలో ఎల్లమ్మ ఆలయం వద్ద పలువురు రోడ్డు పక్కన నిల్చొనారు. ఆ సమయంలో మూడుచింతలపల్లి నుంచి కేశవరం వైపు వెళ్తున్న కారును డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు పక్కన పార్కు చేసిన ఐదు బైక్‌లను ఢీ కొట్టి, వాటితో పాటుగా పక్కన నిలబడి ఉన్న వారిని కూడా ఢీ కొట్టాడు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. డ్రైవర్ కారును అక్కడే వదిలేసి పారిపోయాడు. గాయప డిన వారిని చికిత్స నిమిత్తం అల్వాల్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

నాచారం వంతెన పనులు పరిశీలన

వంతెన పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

రామంతాపూర్,ఫిబ్రవరి 13: నాచారం డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్ నుం చి , కార్తికేయనగర్ వెళ్లే దారిలో పోచమ్మ గుడి వద్ద పాత వంతెన స్థానంలో రూ.70 లక్షలతో చేపట్టిన వంతెన పనులను గురు వారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించా రు. వంతెన పను లను త్వరగా పూర్తి చేస్తామన్నారు. అభి వృద్ధిలో నాచా రం డివిజన్‌ను మొదటి స్థానంలో ఉంచుతా మన్నారు. ఈ కార్య క్రమంలో డీఈ బాలకృష్ణ,ఏఈ కీర్తి,వర్క్ ఇ న్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ నాయకులు బు చ్చన్నగౌడ్,భూపాల్‌రెడ్డి,నర్సింగ్ రావు,భాను, స్వామి, గణేశ్ పాల్గొన్నారు.

భూ కబ్జా కేసులో మంత్రి లక్ష్మణ్ బైండోవర్

మంత్రి లక్ష్మణ్‌ను బైండోవర్ చేస్తున్న తహసీల్దార్ సుచరిత

కాప్రా, ఫిబ్రవరి 13: కాప్రా విలేజీ సర్వే నంబర్ 199కు సంబంధించి భూకబ్జా కేసు తో పాటు, విధుల్లో ఉన్న రెవెన్యూ అధికారు లను అడ్డుకొన్న కేసులో మంత్రి లక్ష్మణ్‌ను బైండోవర్ చేస్తున్నట్టు కాప్రా తహసీల్దార్ సుచరిత తెలిపారు. భూకబ్జా కేసులను ఎదు ర్కొంటున్న మంత్రి లక్ష్మణ్‌ను కుషాయిగూడ పోలీసులు తహసీల్దార్ కాప్రా మండల ఎగ్జి క్యూటివ్ మెజిస్ట్రేట్ర కార్యాలయంలో తహసీ ల్దార్ సుచరిత ఎదుట హాజరు పర్చగా లక్ష్మ ణ్‌ను బైండోవర్ చేస్తున్నట్టు తహసీల్దార్ ఆదే శాలు జారీ చేశారు. భూకబ్జా కేసులతో పాటు సర్వేనంబర్ 199లో రెవెన్యూ అధికారులను విధులు నిర్వహించకుండా అడ్డుకోవడంపై కేసులు నమోదైనట్టు పోలీసులు తెలిపారు. బైండోవర్ అయిన వ్యక్తి ఆరునెలలు లేదా ఒక సంవత్సరం (కే సుల తీవ్రతను బట్టి)వరకు ఎలాంటి నేరపూరిత చర్యలకు పాల్పడకూడ దనీ, అలా పాల్పడినట్లయితే వెంటనే అదు పులోకి తీసుకొని చట్టప్రకారం చర్యలు తీసు కోవడం జరుగుతుందని పోలీసులు తెలి పారు. మంత్రి లక్ష్మణ్‌పై దాదాపు పదివరకు కేసులతో పాటు, రౌడీ షీట్ ఉన్నదని కుషా యిగూడ ఇన్స్‌పెక్టర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఇన్స్‌పెక్టర్ భాస్కర్‌రెడ్డి,ఎస్ఐలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

షాబ్ ఏ భారత్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం

పరిశుధ్య పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్

రామంతాపూర్,ఫిబ్రవరి 13 : షాబ్ ఏభారత్ పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. గురువారం చిలుకానగర్ డివిజన్ పరిధిలోని కబ్రిస్థాన్ పండు గకు ఏర్పాట్లలో భాగంగా గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించే పనులు పరిశీలించారు. లైట్లు ఏర్పాటు చేస్తామ న్నారు. షాబ్ ఏ భారత్ పండుగను ముస్లిం లుఆనందంగా జరుపుకోవలన్నారు.ఈ కార్య క్రమం లో డీఈ రవీందర్, కబరస్తాన్ కమిటీ అధ్యక్షులు అబ్బోబాయ్,కమిటీ సభ్యులు ఎండీ హనీఫ్,ఎండీమోహమ్మద్, ఎండీపెద్ద ఖాసీం, నాయకులు కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఎండీ షఫీ,ఎండి గౌస్,శానిటేషన్ సూపర్ వైజర్ జగన్, ఎస్ఎఫ్ఏ ప్రఖ్యాత్, శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ కృషి

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర అశోక్, పి.గణేష్

మల్లాపూర్/కాప్రా, ఫిబ్రవరి 13: మల్లా పూర్ ఏరియా డంపింగ్ స్టాక్‌యార్డు కార్మికు ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ చిత్తశుద్ధితో కృషిచేస్తుందని సీఐటీయూజిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర అశోక్, పి.గణేష్ అన్నారు. గురువారం మల్లాపూర్ డంపింగ్ యార్డ్ కార్మికుల జనరల్‌బాడీ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లా డారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఐటీయూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరువందలకు పైగా కార్మికులను పర్మినెంట్ చేయించామని, జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 42 చోట్ల స్టాక్‌యా ర్డుల్లో సీఐటీయూ జెండాలు ఏర్పాటు చేయ డంజరిగిందన్నారు. సస్పెండ్ అయిన 36 మంది కార్మికులను ఉద్యోగంలో పెట్టించామ న్నారు. రాబోయే ఎన్నికల్లో సీఐటీయూ నాయకత్వాన్ని బలపరిచి అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భాస్కర్, రమేష్, సమ్మన్న, రాజేష్, అశోక్, గణేష్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య స్కూల్ ఎదుట ఆందోళన

శ్రీచైతన్య పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

- పాఠశాలపై విద్యార్థి సంఘాలు, నేతల దాడి
- న్యాయం చేయాలని డిమాండ్

మేడ్చల్, ఫిబ్రవరి 13: మేడ్చల్ శ్రీ చైతన్యస్కూల్లో చదివే 10వ తరగతి చదివే విద్యార్థి అఖిల(18) మృతి పై విద్యార్థి సంఘాల నేతలు భగ్గుమన్నారు.గురువారం ఉదయం పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగా రు. పాఠశాలకు సెలవు ప్రకటించి, తాళం వేయడంతో మరింత ఆగ్రహానికి గురైన నేతలు గేటు వేసిన తాళం పగులగొట్టారు. ఫర్నిచర్,నోటీసు బోర్డులను ధ్వంసం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు, నేతల దాడికి దిగడంతో పరిస్థితులు ఉద్రిక్తతంగా మారాయి. పోలీ సులు రంగ ప్రవేశం చేసి, పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చారు. విద్యార్థి అఖిలది ఆత్మహత్య కాదని, శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం చేసిన హత్య అని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా కనీస సౌకర్యాలు కల్పించకుండానే అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపిం చారు. ఫీజు చెల్లించలేని తీవ్ర వేధింపులకు పాల్పడుతు న్నారన్నారు. అఖిలను ప్రిన్సిపాల్ రమాదేవి దారు ణంగా వేధించిన కారణంగా ఆత్మహత్యకు పూనుకుం దని తెలిపారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, విద్యార్థి కుటుంబానికి రూ.3కోట్లు చెల్లించాలని డిమాం డ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు శైలజాహరినాథ్, బీజేవైఎం అధ్యక్షుడు కానుకంటి వంశీ విజయ్‌వంజరి, సీనియర్ నాయకులు డీ.వీ.కిషన్ రావు, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీజెవైఎం నాయకులు బొజ్జు రాఘవ రెడ్డి, అర్జున్, అవినాష్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ కుర్చీకి ఎస్ఎఫ్ఐ నేతల వినతి

శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై తీరుపై విద్యా శాఖ అధికారులు విచారించడం లేదని ఆరోపిస్తూ ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యా లయం ఎదుట ఆందోళన నిర్వహించి, ఖాళీ కుర్చీకి వినతి పత్రం సమర్పించారు.

యాజమాన్యంపై కేసు నమోదు

విద్యార్థి అఖిల ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతి చెందిన ఘటనపై స్పందించిన పోలీసులు శ్రీ చైత న్య యాజమాన్యంపై కేసు నమోదు చేశారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నేరాల అదుపునకు ప్రత్యేక చర్యలు

చర్లపల్లి, ఫిబ్రవరి 13: కుషాయిగూడ, చర్లపల్లి పోలీస్‌స్టేషన్ల ఇన్స్పెక్టర్లు భాస్కర్‌రెడ్డి, రవికుమా ర్‌లను జిల్లా వ్యవసాయకమిటీ వైస్ చైర్మన్ విఠల్‌నాయక్ గురువరం కలిసి పలు విషయాలు, సమస్యలను వారికి వివరించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ లు మాట్లాడుతూ కు షాయిగూడ, చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాలను అదుపునకు చర్యలు తీసుకుంటున్నా మని, ముఖ్యంగా పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశా మని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంక న్న, శేఖర్, నర్సింగ్‌రావు,హరిందర్, శ్రీనివాస్, నాయ కులు ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ వాలీబాల్ టోర్నమెంట్ కెప్టెన్‌గా సుధాకీర్తి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 13: రాష్ట్ర సివిల్ సర్వీసెస్ టోర్న మెంట్ ఉమెన్ టీం వాలీబా ల్ కెప్టెన్‌గా సుధాకీర్తి ఎంపికై నారు. అల్వాల్ సర్కిల్ ఐసీ డీఎస్ పాజెక్ట్ సైపర్‌వైజర్‌గా పనిచే స్తున్న సుధాకీర్తి చెన్నైలో 14 నుంచి 18వరకు జరుగ నున్న సివిల్ సర్వీసెస్ వాలీ బాల్ టోర్నమెంట్ ఉమెన్ వాలీ బాల్‌టీంకు సారథ్యం వహిస్తున్నారు.

సుధాకీర్తి

జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూని వర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) అందించే ఎంబీఏ కోర్సు పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను స్వీకరించనున్న ట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫె సర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొద టి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితా లను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపరు రూ. 1,000 చొప్పున చెల్లించి ఈనెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయే షన్కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటేఒక్కో పేపర్కు రూ.10,000 చొప్పు న చెల్లించి వచ్చే నెల 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీడీబీఎం, పీజీడీఎం, పీజీడీఈఎల్టీ తదితర కోర్సుల పరీక్ష ఫలి తాలను విడుదల చేసినట్లు చెప్పారు.

బీఎస్ - ఎంఎస్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సి: ఓయూ పరిధిలోని బీఎస్- ఎంఎస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్-ఎంఎస్ (కంప్యూటర్ సైన్స్- ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ డ్యూ యల్ డిగ్రీ ప్రోగ్రాం) మొదటి, మూడు, అయిదు, ఏడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 24వ తేదీ లోపు సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో వచ్చేనెల 1వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

బీఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూని వర్సిటీ పరిధిలోని బీ ఫార్మసీ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) మొదటి, మూడు, అయిదు, ఏడో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష లను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ www. osmani a.ac.inలో చూసుకో వాలని సూచించారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

మియాపూర్ ఫిబ్రవరి 13: చందానగర్ సర్కిల్ పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు రెండో రోజు కొనసాగింది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు పాదచారులకు అసౌకర్యంగా మారడంతో ఫుట్‌పాత్ ఆక్రమణలను అధికా రులు తొలగిస్తున్నారు. ఈ మేరకు మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి లింగంపల్లి వరకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఏర్పాటు చేసిన చిరు వ్యాపారాలు ఇతర దుకాణాలను తొలగించారు. ఆక్రమణల తొలగింపు సందర్భంగా పేర్కొన్న చెత్త ఇతర వ్యర్థా లను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నట్లు డీసీ మోహన్ రెడ్డి తెలి పారు. తొలగించిన ప్రాంతాల్లో మళ్లీ దుకాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీ హెచ్చరించారు. శాంతి భద్రతలు ట్రాఫిక్ పట్టణ ప్రణాళిక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో తొలగింపులను చేపడుతున్నట్లు ఆయన పేర్కొ న్నారు. స్పెషల్ డ్రైవ్ మరో వారం రోజుల పాటు కొనసాగు తుందన్నారు.

గురుకుల్‌ను అభివృద్ధి చేసే వరకు విశ్రమించేది లేదు

ఘట్‌కేసర్‌లో ఉత్తరాలను పోస్టుచేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్ కేసర్, ఫిబ్రవరి 13: గురుకుల విద్యాలయానికి పూర్వ వైభవాన్ని కల్పించేలా అభివృద్ధి పరిచేవరకు విశ్రమించకుండా ఉద్యమాన్ని కొనసాగిస్తామని గురుకుల విద్యాలయ పూర్వ విద్యార్థి పశుపునూరి కేదారిశ్వర్ తెలిప